తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
07 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ పోలీసుల

# చర్యలేవి?

ఎన్నికలవేళ గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు..

ఓటర్లను ఆకర్షించేందుకు మద్యం..ఏరా





**తుంగతుర్తి ఏప్రిల్ 6 (జనంసాక్షి):** లోక్సభ ఎన్నికలో గ్రామాలలో రాజకీయం రోజురోజుకు వేడెక్కుతుంది. ఎలాగైనా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులు సహకరిస్తున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా కొనసాగుతున్నాయి. దీంతో గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా యదేచ్చగా కొనసాగుతుంది. మద్యం వ్యాపారులు సిండికేట్ పేరుతో ధనార్ధనే ధ్యేయంగా నిబంధనలు అతిక్రమిస్తూ ఎక్సైజ్ సిబ్బందిని గుప్పెట్లో పెట్టుకొని గ్రామాల్లోని బెల్ట్ షాపులకు ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు వ్యతి రేకంగా గ్రామాల్లో బెల్ట్ షాపుల ను అరికట్టాల్సిన పోలీసుల ధ్యాస మొత్తం చెక్ పోస్ట్ లలో వాహనాల తనిఖీలో నిమగ్నమయ్యారు. ఇదే అదునుగా భావించిన గ్రామాల్లోని బెల్ట్ షాప్ యజమానులు మండల మిగతా 7లో..



## గంజాయి సరఫరా, ఆర్థిక మూలాలపై

# ఉక్కుపాదం

### మల్టీజోన్ ఐజీపీ ఏవీ.రంగనాథ్

**ఖమ్మం బ్యూరో,ఎప్రిల్6(జనంసాక్షి):** గంజాయి సరఫరా , ఆర్థిక మూలాలపై ఉక్కుపాదం మోపాలని మల్టీజోన్ ఐజీపీ ఏవి. రంగనాథ్ అన్నారు.నేర సమీక్ష సమావేశానికి మల్టీజోన్ - 1 ఐజీపీగా మొదటి సారిగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు విచ్చేసిన ఏవి. రంగనాథ్ గారిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశం ఐజీపీ మాట్లాడుతూ...జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాల నిర్మూలనకు పటిష్ఠ మైన చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులను సమన్వయం చేసుకొని కట్టడి చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అక్రమ ఫైనాన్స్ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని, పేద, మిగతా 7లో..

# పలు గ్రామాల్లో మట్టి అక్రమ రవాణా

### చెరువుల నుండి యదేచ్ఛగా మట్టితోలకాలు

7లో..

# పేదలకు ఈద్గా ,మక్కా మసీదు కమిటీ ఆసరా

- దాతల సహకారంతో రంజాన్ మాసంలో
- బియ్యం, వంట సామాగ్రి 472 ప్యాకేజీల పంపిణీ విజయవంతం
- ప్రతి ఒక్కరూ రంజాన్ ను ఘనంగా జరుపుకోవాలి
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
- దాతల సహకారంతోనే నిరుపేదలకు ప్రతిఫలం
- దాతల సహకారం ఎప్పటికీ మరువలేనిది..
- సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్



**దేవరకొండ ఏప్రిల్ 6 జనంసాక్షి** పేదలను ఆదుకోవడంలోనే మధురాను భృతి కలుగుతుందని , ప్రతి ఒక్కరూ సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని మక్కా మసీదులో దేవరకొండ ప్రజానీకం దాతల ద్వార మక్కా మసీద్ మరియు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ ప్యాకేజీ బియ్యం వంట సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మిగతా 2లో..

# పేదలకు దేవరకొండ ఈద్గా ,మక్కా మసీదు కమిటీ ఆసరా



పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని కోరారు.పవిత్ర రంజాన్ శుభ సందర్భంగా దేవరకొండలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సంతోషంగా మెలగాలని ఆశభావం వ్యకం చేశారు.నియోజకవర్గ ముస్లిం వర్గానికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ముస్లింల సమస్యల కొరకు తానను ఎప్పుడైనా కలవచ్చు అని అన్నారు. ఈద్గా, కబరస్తాన్లా పలు అభివృద్ధి పనుల కోసం నాలుగు కోట్ల రూపాయలు మంజూరయ్యాయనీ తెలిపారు.ఈ సందర్భంగా ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్ మాట్లాడుతూ దేవరకొండ దాతల సహాయ సహకారాలతో 472 మంది పేద వర్గాలకు చెందిన వితంతువులకు , దివ్యాంగులకు , రంజాన్ ప్యాకేజీ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ ప్యాకేజీ కి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు కూడా మీ అందరి సహకారంతో ఎక్కువ మంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని, మరిన్ని ఖైర్ పనులు చేస్తామని అన్నారు. ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు అందించిన దాతలకు, ఇంతటి మహోత్తరమైన కార్యక్రమానికి తమ విలువైన సమయాన్ని కేటాయించిన యువతకు తను ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు.దాతల సహకారంతోనే ఈ రోజు నిరుపేదలకు ప్రతిఫలం లభించిందని, మీ అందరి సహాయ సహకారాలు ఈద్గా కమిటీకు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని , సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్తు ముస్లిం తరపున, కమిటీ తరుపున దుఆ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ యం ఏ సిరాజ్ ఖాన్, జావిద్, మాజీద్ మౌలానా, ఈద్గా కమిటీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఇలియాస్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖదీర్, మొహమ్మద్ జాఫర్ ఖాన్,మొహమ్మద్ షబ్బీర్, సెక్రటరీ ఎస్ కే బరాన్, జాయింట్ సెక్రటరీ మహమ్మద్ ఖాజా మొహినొద్దీన్ , మొహమ్మద్ కైసర్ అసిస్టెంట్ సెక్రటరీ మహమ్మద్ ముజీబ్, సయ్యద్ అజీజ్,కమిటీ మెంబర్లు, సయ్యద్ దస్తగీర్,మొహమ్మద్ యూసుఫోద్దీన్ (సలీం),ముస్లిం యువత తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు కలిపిన నీళ్లు తాగి 11 ఆవులు మృతి

చందంపేట ఏప్రిల్ 6 జనంసాక్షి:
నేరేడుగోమ్ము మండలం బచ్చాపురం గ్రామానికి చెందిన కేతావత్ వెంకట్రం, మోతిలాల్, కేతావత్,మోహన్ కేతావత్ కిషన్,కెతావత్ హరియా హరియాలకు చెందిన మొత్తం 11 ఆవులు మేతకు వెళ్లి, అదే గ్రామానికి చెందినటువంటి కేతావత్ సతీష్ యొక్క ఆయిల్ ఫామ్ తోటలోకి వెళ్లి అక్కడ డ్రమ్ము లోని పురుగుల మందు కలిపిన నీళ్లు తాగి చనిపోయినయని దరఖాస్తు ఇవ్వగ కేసు నమోదు చేసుకొని వెటర్నరీ డాక్టర్స్ చే అట్టి చనిపోయిన పశు వుల కు పోస్టుమార్టం నిర్వహించడం జరుగుతుంది అని నేరడుగమ్ము ఎస్సై సతీష్ తెలిపారు.

## సరస్వతి శిశు మందిర్లో పోషక అవగాహన సదస్సు..

### - చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు..





బూర్గంపహాడ్ ఏప్రిల్ 06 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శనివారం పోషక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నతమైన పదవులు, ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ప్రత్యేకతని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. పలువురు ముందుకు వచ్చి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. అనంతరం పాఠశాల చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం కేసుపాక రేవంత్ దంపతులచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వై వి అశోక్ రెడ్డి, భవనం రాఘవ రెడ్డి, పాఠశాల కార్యదర్శి బళ్ళు మోహన్ కృష్ణ, మేడూరి వెంకట సుబ్రహ్మణ్యం, పివి నిరంజన్, కేతేపల్లి ప్రవీణ్ కుమార్, ఖమ్మం విభాగ్ సైక్షనిక ప్రముఖ చింతకింది కృష్ణమూర్తి, పోషకులు కమిటీ సభ్యులు, హితేషకులు, ఆచార్య బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్పోలారపు పద్మ వెల్లడి..



ఇల్లందు ఏప్రిల్ 6 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందునందు ఎన్.ఎస్.ఎస్ విభాగము మరియు భాగ్య హెల్త్ క్లబ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన,డాక్టర్ పోలారపు పద్మ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ తమ యొక్క ఆహారపు అలవాట్లను మెరుగుపరుచు కోవాలని,బలవర్ధక ఆహారపు అలవాట్లతో జీవనశైలిని కొనసాగించాలని, ప్రతిరోజు వ్యాయామముతో కూడిన ఆరోగ్య అలవాట్లను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్, బి.చెంచురత్నయ్య మాట్లాడుతూ శ్రమలేని జీవితం వలన అనకే వ్యాధులు సంభవిస్తున్నామని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి మనిషి 8000 అడుగులు రోజుకు నడక ప్రయాణం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి బిందు శ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోడేటి రాజు, భాగ్య హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ బి చెంచు రత్నయ్య , ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ కే.కిరణ్ కుమార్,శ్రీమతి.ఇంద్రాణి వృక్షశాస్త్ర అధ్యాపకురాలు,బి సరిత గణిత శాస్త్ర అధ్యాపకురాలు, డాక్టర్ సి.హెచ్.రమేష్, సురేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

### కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి..

### కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంటు లేదు కష్టాలే మిగిలాయి..

### మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్..




ఇల్లందు ఏప్రిల్ 6 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు రైతులకు మద్దతుగా ఇల్లందు పట్టణంలో రైతుదీక్ష..బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రైతుల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గం ఇంచార్జి బానోత్ హరిప్రియ నాయక్ డిమాండ్ చేశారు.రైతులకు మద్దతుగా నేడు ఇల్లందు పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిపి దీక్ష నిర్వహించారు.అనంతరం ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే %ಡ% బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ...రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధ్యానం పంటకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12000, ఎండిన పంటకు ఎకరాకు రూ.25000 వెంటనే చెల్లించి., మరియు కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులకు న్యాయం చేయాలని కోరారు ప్రాజెక్టులలో నీళ్లు ఉన్న రైతుల పంటలకు నీళు ఇవ్వకుండా రైతులకు ద్రోహం చేస్తున్నారని, పంటలు ఎండిపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, చనిపోయిన రైతులకు నష్ట పరిహారం తో పాటు, వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్ మరియు మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు గారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలు మరియు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మరియు రైతులను వేధిస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నీరు లేక ఎండిన పంటలకు నష్టపరిహారం క్వింటాలకు 500 రూపాయల బోనస్ తో పాటుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.. డిసెంబర్ 9 తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చి రైతులను రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు ఏనాడు కూడా ఆగింది లేదని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కింద 15000 రైతు కూలీలకు 12,000 కౌలు రైతులకు




15000 ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తప్పకుండా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ.దేవి లాల్ నాయక్. టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మర వరప్రసాద్.బయ్యారం మండల అధ్యక్షుడు.తాత గణేష్. గార్ల మండల అధ్యక్షుడు.గంగావత లక్ష్మణ్ నాయక్.ప్రధాన కార్యదర్శి పొనుగంటి రాధాకృష్ణ.కామేపల్లి మండల నాయకులు మూడు కృష్ణ ప్రసాద్.ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం.11 వార్డ్ కౌన్సిలర్ జెకే. శ్రీను. 2 వార్డ్ కౌన్సిలర్. కటకం పద్మావతి.5 వార్డ్ కౌన్సిలర్ వీణ వాసు. 6వార్డ్ కౌన్సిలర్ తోట లలిత శారద,7 వార్డు కౌన్సిలర్ సామల మాధవి.12వ వార్డు కౌన్సిలర్ సిలివేరి అనిత.14వార్డు కౌన్సిలర్ సంద బిందు.15 వార్డ్ కౌన్సిలర్ చీమల సుజాత.18 వ వార్డు కౌన్సిలర్.పాబోలు స్వాతి కిరణ్.24వార్డు కౌన్సిలర్ వాంగుడోత్ తార, టౌన్ కమిటీ ఎర్రబెల్లి కృష్ణయ్య. పివి కృష్ణారావు.లాల్ సింగ్.జబ్బార్.అబ్దుల్ నబీ.వసంత్ రావు.గిన్నారపు రాజేష్.రైతులు. పార్టీ నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి లో భాగంగాస్కాలర్షిప్ అవార్డ్స్ పంపిణీ



మేళ్లచెరువు (జనంసాక్షి)
మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు నందు మై హోమ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు పేరు మీదప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మేళ్లచెరువు , కంది బండ, చింతలపాలెం, రేవూరు ,మ ఠంపల్లి ,చౌటపల్లి ,రఘునాధపాలెం, తొగ ర్రాయి, గణపవరం గుడిబండ , కే జీ బీ వీ మేళ్లచెరువు, మఠంపల్లి మొత్తం 12 ప్రభుత్వ పాఠశాలలనందు 10 వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన 36 మంది విద్యార్థి ,విద్యార్థులకు రెండు లక్షల 16 వేల రూపాయలు స్కాలర్షిప్ అవార్డ్స్ పంపిణీ చేసింది. ఈ మెర్టోరియస్ మహా స్కాలర్షిప్ అవార్డ్స్ లను కింద ప్రథమ అవార్డు Rs8000/- ద్వితీయ అవార్డు Rs. 6000/- తృతీయ అవార్డు కింద Rs. 4000/- రూపాయలు చెక్ తో పాటు సర్టిఫికెట్ సంస్థ యూనిట్ హెడ్ మరియు ప్రెసిడెంట్ వర్క్స్ శ్రీనివాసరావు విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మై గ్రూప్ చైర్మన్ గారి 60 వ సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న పేద విద్యార్థి విద్యార్థులకు ప్రోత్సహించేందుకుడాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావుమెరి టోరియస్ మహా స్కాలర్షిప్ అవార్డ్స్ ఇస్తున్నట్లు తెలిపారు. పేదరికం లో పుట్టిన ఎందరో గొప్పగా చదువు కొని ఉన్నత స్థాయి కి చేరారు అని, వారిని ఆదర్శం గా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకోవాలి అని అయన అన్నారు. విద్యార్థులకి జీవితంలో ఇంటర్ విద్యా గొప్ప టర్నింగ్ పాయింట్ అని చాలా జాగ్రత్తగా ఆలోచన చేసి అడుగులు వేసి ఉపాధ్యాయులు, తల్లితండ్రుల యొక్క సూచనలు పాటిస్తూ చెడు వ్యసనాలకు బానిస కాకుండా గొప్ప చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకొని వారి తల్లి తండ్రులకు, పుట్టిన ఊరు కి గొప్ప గుర్తింపు తీసుకొని రావాలి అని విద్యార్థులకు అన్నారు. ఇటువంటి అవార్డ్స్ విద్యార్థుల లో స్ఫూర్తి ని నింపుతాయి అని అయన అన్నారు. మహా స్కాలర్స్ ఉపకార వేతనాలు గత పది సంవత్సరాలుగా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు నిరుపేద విద్యార్థి విద్యార్థులకు మహా సిమెంట్స్ యాజమాన్యం అన్నివేళలా సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మహా స్కాలర్షిప్ తమకు ఎంతగానో ప్రోత్స హాన్ని ఇస్తున్నాయి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం తమ ప్రతిభను గుర్తించి స్కాలర్షిప్ లు అందజేస్తున్న మహా సిమెంట్స్ యజమాన్యాని ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, తల్లి తండ్రులు, సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, అడ్వైసర్ జగన్నాధ రావు, ఏ జీ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతరకు తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

పెనుబల్లి, ఏప్రిల్ 6(జనం సాక్షి )
లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తుక్కు గూడలో జరుగుతున్నకాంగ్రెస్ పార్టీ జనజాతర భారీ బహిరంగ సభకుశనివారం పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లారు, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంనుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కిసర శ్రీనివాసరెడ్డి,చీకటి రామారావు, సోమరాజు సీతారామారావు,సూరపురెడ్డి బాపిరెడ్డి, చీకటి చిన్ననరసింహారావు, వంగా ఝాన్సీ,పొట్లపల్లి వెంకటేశ్వరావు, బొర్రా కోటేశ్వరావు, పసుమర్తి విశ్వనాథ్,చిలుకు బత్తుల చన్నారావు, జిల్లెల నరసింహస్వామి, మేకతోట్టి కాంతయ్య,గోదా చెన్నారావు, వంగా నిరంజన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నల్గొండటౌన్, ఏప్రిల్ 06(జనంసాక్షి)
భారతీయ జనతా పార్టీ నిర్మాణంతో పాటు మనుగడ కోసం ఎంతో మంది మహానుభావుల ప్రాణ త్యాగాలు పోరాటం దాగి ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి,బిజెపి నల్గొండ పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పండిట్ దీన్ దయాల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సీట్లతో బిజెపి దేశ వ్యాప్తంగా ప్రస్థానం ప్రారంభించి నేడు 303 సీట్లతో దేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి స్వతహాగా 353 సీట్లను గెలవడంతో పాటు ఎన్డీఏ కూటమి 400 సీట్లతో మూడోసారి అధికారంలోకి రానున్నట్లు సర్వేలు చెబుతున్నాయి అన్నారు, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు, రైతులు, మేధావులు, యువత కోరుకుంటున్నారని నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదగనుందన్నారు. ప్రతి ఒక్కరు బీజేపీ ఆదరించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, చింతా ముత్యాల రావు, దాసోజు యదరిరాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనుమంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం, జిల్లా కోశాధికారి పకీరు మోహన్ రెడ్డి, కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం మహేష్,జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, మహిళా మోర్చ అధ్యక్షురాలు రావిరాల కాశమ్మ, మిట్టపల్లి రామకృష్ణ, యువమోర్చ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి స్వరూప్, పట్టణ ఉపాధ్యక్షులు మంగళపల్లి కిషన్, టంగుటూరి శ్యామ్, నీరజ, అనుముల దేవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి గుర్తింపు పొందింది

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 6
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేవరకొండ మండలం తూరుపుపల్లి 57 బూత్ అధ్యక్షుడు మావిళ్ల శివ జెండా జెండాను ఎగరవేశారు. అనంతరం టిఫిన్ బాక్స్ బైటెక్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ %ట% బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంభం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష, అంకిత భావానికి, ప్రతిరూపమైన, దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై, ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతాపార్టీ కార్యకర్తలుగా మనం గర్విద్దామని,నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచంలో భరత మాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమవుధమని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్త సోదర సోదరీమణులకు, నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు, మద్దతుదారులకు 44 వ భారతీయజనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనం శ్రీను కుంభం తిరుపతి ఎటెల్లి గౌతమ్ దర్శనం కొండల్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపి ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం



చింతపల్లి ఏప్రిల్ 06(జనం సాక్షి) రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు అన్నారు..భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని 33 ,34 ,35 ,బూతులలో ప్రతి ఇంటిపై పార్టీ జెండాను ఎగురవేశారు..మండల కేంద్రంలోని బూత్ నంబర్ 35 లో పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా టిఫిన్ బైటక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు పాల్గొని ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి దిశగా ముందుకు కొనసాగే అంశాలు ప్రస్తావించడం జరిగాయి.. బిజెపి పార్టీ ఆవిర్భావం కోసం అహర్నిశలు పనిచేసిన మహనీయులను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుక్కుడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, సముద్రాల నగేష్, నాళ్ల శివకుమార్, కుందేళ్ళ చెన్నయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, గడ్డి మహేందర్, కుందేళ్ళ శ్రీశైలం యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు...

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి..

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్



దేవరకొండ జనంసాక్షి ఏప్రిల్ 6
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు దేవరకొండ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన రైతు దీక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతుల పై కపట ప్రేమ ను మానుకొవాలని రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని అన్నారు.రైతుల పంటపొలాలు అన్ని ఎండిపోయాయని,రైతులు కరువుతొ అల్లాడుతు వుంటే కనిసం ఈ ప్రభుత్వానికి సోయి లేదని అన్నారు.గ్రామాలలో కనిసం త్రాగడానికి నీళ్ళు కూడ లేవని ప్రజలలో ఈ ప్రభుత్వం పై వ్యతిరేకత మెదలైందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ నాయక్, వివిధ హెూదాల్లో ఉన్న బిఆర్ఎస్ నాయకులు, రైతు సంఘం నాయకులు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ALL INDIA CONGRESS COMMITTEE
(MINORITY DEPARTMENT)

## మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం ఎన్నికల పరిశీలకులుగా..

**- మహమ్మద్ ఖాన్..**

బూర్గంపహాడ్ ఏప్రిల్ 06 (జనంసాక్షి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమూద్ ఖాన్ ను నియమించారు. ఈ మేరకు శనివారం ఏఐసీసీ తెలంగాణ మైనారిటీ విభాగం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బాధ్యత అప్పగించినందుకు ఏఐసిసి, టిపిసిసి అధిష్టానానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకానికి సహకరించిన ఏఐసీసీ మైనార్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ విభాగం ఇంచార్జ్ ఫర్హాన్ అజ్మీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు తెలుపుతూ... తన శక్తి వంచన లేకుండా ఎంపీ బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని నియోజకవర్గాల పరిశీలకలను కపుకొని ఐక్యంగా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలియజేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడే పార్టీలను గెలిపించుకోవాలి..

- మతోన్మాద బీజేపీని ఓడించి, లౌకికవాద ప్రజాస్వామ్య పార్టీలను గెలిపించుకుందాం - షాబీర్ పాషా ..
- కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్న బిజెపి.. -పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచిన ప్రభుత్వం..
- రైతు చట్టాలను, కార్మిక చట్టాలను మార్చిన ఘనత కేంద్రానిదే..




మణుగూరు, ఏప్రిల్ 06 (జనంసాక్షి):
దేశంలో మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించి, లౌకికవాద ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు పాటుపడే పార్టీని ,రేపు జరగబోయే పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో స రెడ్డి పుల్లారెడ్డి అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎస్కె సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ..... దేశంలో రెండోసారి బిజెపి ఎన్డీఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు బహుజనుల పై దాడులు పెరిగాయని ,ప్రశ్నించే వారిని అణగదొక్కుతున్నారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడితే వాళ్లపై ఈడి, సిబిఐ ,ఈడి ,పేర్లతో దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు.. దేశంలో నిరుద్యోగ యువత పెరిగిపోయిందని ఐదు సంవత్సరాలలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రభుత్వ హామీ అమలు జరగలేదని, కార్పొరేట్ కంపెనీలకు పెద్దపీట వేస్తూ సామాన్యులపై జిఎస్టి బారం మోపుతున్నారని వారు అన్నారు. పెట్రోల్ డీజిల్ , నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని నేడు ఎలక్షన్లు దగ్గర పడుతుండడం తో గ్యాస్ కు 100 రూపాయలు తగ్గించారని,, పెట్రోల్ ధరలు తగ్గిస్తామంటూ కల్లబొల్లి మాటలు చెబుత ప్రజలను మోసంచేస్తున్నారని వారి ఆరోపించారు.రైతు చట్టాలను కార్మిక చట్టాలను మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అనేక రాష్ట్రాలలో ఆందోళన కొనసాగుతూనే ఉన్నాయని, వారు అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ బీజేపీని ఓడించి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడే పార్టీలను గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు జరుగుతున్నప్పటికీ కావాలని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని కేంద్రంలో బిజెపిని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దీనికోసం వామపక్ష లౌకిక తంత్ర ప్రజా పార్టీలన్నీ ఏకం కావాలనీ కోరారు ఈ కార్యక్రమంలో సమావేశంలో నరాటి ప్రసాద్, ముత్యాల విశ్వనాథం ,సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, కల్లూరి వెంకటేశ్వరరావు, కమటం వెంకన్న,, దేవరకొండ శంకర్, సలిగంటి శ్రీనివాస్, ఎండి సలీం, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహడ్ సంత రద్దు..

**- ఈవో సమ్మయ్య..**



బూర్గంపహాడ్ ఏప్రిల్ 06 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో ఇప్పటివరకు కొనసాగిన సంత ను 2024-04-17వ తేదీ నుండి పూర్తిగా రద్దు చేయడమైనదని గ్రామపంచాయతీ ఈవో కొమరం సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలము లేనందున ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు నిర్వహిస్తున్న సొంత ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, స్థానిక పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నందున సంతను రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సంబంధించి ఖాళీ స్థలం దొరికినప్పుడు తిరిగి సంత నిర్వహించడం జరుగుతుందని, అప్పటివరకు సంత రద్దు చేయడమైనదని ఆయన వివరించారు.



## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

చింతలపాలెం (జనంసాక్షి) సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి,బూత్ స్వశక్తి కరణ కార్యక్రమంలో భాగంగా దొండపాడు లోని బూత్ నెంబర్ 164లో టిఫిన్ బైటక్ కార్యక్రమంలో పాల్గొని,ప్రతి బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు తమ బూత్ లలో పార్టీ బలోపేతం దిశగా ప్రయత్నం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మధిర రంగారెడ్డి, జిల్లా నాయకులు పొల్లా వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కొంకాయల మస్తాన్ రెడ్డి,బండారు నాగరాజు,గోపిరెడ్డి పాపిరెడ్డి,సాలె గోపి,తమ్మిశెట్టి ప్రదీప్,తేజ, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరీగా జరిగిన ఆర్యవైశ్య ఎన్నికలు..

**అసెంబ్లీ ఎన్నికలను తలపించిన వైనం..**

**ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, ఘన విజయం..**

**అంగరంగ వైభవంగా నేడు ప్రమాణస్వీకారం..**





ఇల్లందు ఏప్రిల్ 6 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించాయి. ఇటీవలే ఆ సంఘం ఎన్నికలు హోరాహోరిగా జరిగాయి. ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా జరగడంతో విజయం ఎవరు వైపు ఉంటుందో సభ్యుల్లో ఆందోళన నెలకొంది. రసవత్తరంగా జరిగిన ఎన్నికల్లో ప్రొద్దుటూరు నాగేశ్వరరావు తన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల నూతన అధ్యక్షుడిగా విజయం సాధించిన ప్రొద్దుటూరు నాగేశ్వరావు ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ పని చేస్తానన్నారు. సంఘంలో ఉన్న సభ్యులందరి సహాయ సహకారాలతో ఆర్యవైశ్యులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ ఫలాలను తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. తన వెన్నంటి ఉండి తన విజయానికి కృషిచేసిన ఆర్యవైశ్యులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. నూతన ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ప్రమాణస్వీకారం చేపట్టనున్నట్లు తెలిపారు. నాతోపాటు పట్టణాధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికైన అర్వపల్లి రాధాకృష్ణ సైతం ప్రమాణస్వీకారం చేయబోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వివిధ విభాగాలలో ఉన్నటువంటి కొంతమంది సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్నారని అన్నారు.

# ఆరోగ్య ఉపకేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ లు వితరణ



పినపాక, మార్చి 06(జనం సాక్షి):
మండలపరిధిలోని తోగ్గూడెం గ్రామపంచాయతీ లో గల ఆరోగ్య ఉపకేంద్రంలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది ఫ్యాన్ లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇటు ఆసుపత్రికి వచ్చే రోగులు, వైద్యసిబ్బంది ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ చింతపంటి సత్యం స్పందించారు. రెండు(2) సీలింగ్ ఫ్యాన్ లను శనివారం ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఎంపీటీసీ చింతపంటి సత్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ పవన్ వర్మ , ఏఎన్ఎం జి.అరుణ, ఆశాలు ఎం.చంద్రకళ, బి.సరోజినీ, ఎ. వరలక్ష్మి, బి. భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు..

**- బూర్గంపహడ్ గ్రామపంచాయతీ..**



బూర్గంపహాడ్ ఏప్రిల్ 0 6 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం ప్రధాన కూడలిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఎంపీడీవో జమలారెడ్డి ప్రారంభించి, ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రతరమవుతున్న వేళ పలు ప్రాంతాల నుండి అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ శర్మ, సూపరిండెంట్ రవీందర్ బాబు, యు డి సి రఘు, గ్రామపంచాయతీ ఈవో సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు మాధవి, శ్రీను, రమేష్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### నెలా మెడికల్ క్యాంపు నిర్వహణలో

# మరో ముందు అడుగు..

**త్వరలో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం..**



ఖమ్మం, ఏప్రిల్ 6, (జనంసాక్షి): ప్రతి నెలా తప్పకుండా గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని %జూవీ% పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నగర పుర ప్రముఖులు బీమవరుపు పుల్లారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై విక్రమ్ తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో CPM పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బిపి, షుగర్ , ఫిట్స్ మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో వైద్య సేవలు అందించడం కోసం తగిన ప్రయత్నాలు నడుస్తున్నాయి అని, ఈ నేపథ్యంలో ఈ ఉచిత క్యాంపు నిర్వహణ మరింతగా మెరుగు పరచడానికి త్వరలో వైరా రోడ్‌లో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం చేయబోతున్నట్లు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ సంస్థలో నిర్వహణలో వున్న VVC , BVK ఆధ్వర్యంలో ఈ మెడికల్ షాపు నడుస్తుంది అని పేర్కొన్నారు. ఏప్రిల్ , లేదా మే నెలలో మెడికల్ షాపు ప్రారంభం అవుతుంది అని, ప్రతి రోజూ పేషెంట్లకు మెడికల్ షాపు అందుబాటులో వుండటం ఫలితంగా ప్రజలకు మరింత తక్కువ ధరలకు మందులు పంపిణీ చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా ప్రముఖ హార్ట్ డాక్టర్ హర్ష తేజ నిర్వహణలో 100 మంది పేషెంట్లకు ఉచితంగా ఏకో టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి , షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ EYలావణ్య ప్రముఖ డాక్టర్లు సి.భారవి, కొల్లి.అనుదీప్, రావిళ్ళ. రంజిత్, పి.సుబ్బారావు, జెట్ల.రంగారావు, డాక్టర్ విజయ్ , మరియు బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై.శ్రీనివాస రావు, బోడపట్ల.సుదర్శన్, శివనారయణ, నర్రా.రమేష్, రామారావు, పి.వాసు, అఫ్జల్, గుమ్మడి బిక్షం, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

### ఐ ఏ ప్ టీ యూ జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్



**ఖమ్మం, ఏప్రిల్ 6, (జనంసాక్షి):** ఖమ్మం నగరంలో రోజు రోజుకు కొత్త పాత వాహనాలపై ఫైనాన్స్ చేస్తున్న కంపెనీలా ఆగడాలు మితిమీరిపోతున్నాయి అని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో లోకల్ ఆటోలో ప్రయాణం చేయాలంటే కూలి నాలి చేసుకొని సంపాదించుకున్నటువంటి 100,200 కూడా సరిపోని పరిస్థితిలో ఉన్నటువంటి సాధారణ ప్రజలు ఏదో ఒక చిన్న పాటి మోటార్ సైకిల్ కొనుక్కొని జీవనం కొనసాగించాలని సెకండ్ హ్యాండ్ వాహనాల షోరూంలను ఆశ్రయిస్తూ ఫైనాన్స్ లో వాహనం తీసుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో ఇ ఎం ఐ (ఇ ఎం ఐ నెలసరి వాయిదా) లు సరిగ్గా కట్టడం లేదని కస్టమర్లపై ఫైనాన్స్ సంస్థలు దురుసుగా ప్రవర్తించడం, అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ లో తిట్టడం,అవసరమైతే కొట్టడం, పరువు తీస్తూ ఎక్కడబడితే అక్కడ వాహనాన్ని ఆపి నిలదీయడం ఇంకా అనేక రీతిలో దౌర్జనాలు చేస్తున్నా కూడా నిమ్మకు నీరేత్తన్నట్టు వ్యవహరిస్తున్న సంబంధింత అధికారులు. ఒక్క ఖమ్మం నగరంలోని పుట్టగొడుగుల్లా ఫైనాన్స్ సంస్థలు ఉన్నాయి కానీ సరైనటువంటి అనుమతులు లేవు అయినా చోద్యం చూస్తున్న అధికారులు. అనుమతులు లేనటువంటి ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలకు ఫైనాన్స్ చేసే ముందు కస్టమర్ వద్ద నుండి పదుల సంఖ్యలో సంతకాలను తీసుకుంటారు. చెక్కులు ప్రామిసరీ నోట్లు తీసుకుంటారు. కానీ వారు చట్ట ప్రకారం వెళ్లకుండా దౌర్జన్యాలకు దిగుతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) గైడ్ లైన్స్ ప్రకారం సాయంత్రం తర్వాత కస్టమర్ ఇళ్లకు ఫైనాన్స్ సంస్థలకు సంబంధించిన ఉద్యోగస్తులు వెళ్ళకూడదు కానీ ఎటువంటి RBI గైడ్ లైన్స్ పాటించకుండా ఇష్ట రీతిలో ఫైనాన్స్ సంస్థలు వ్యవహరిస్తున్నారు. అందులో భాగమే నిన్న చనిపోయిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వినయ్ పొట్టను చేత పట్టుకొని బ్రతుకుతెరువు కోసం ఖమ్మం పట్టణానికి వచ్చిన వినయ్ ఒక కార్మికుడు. ఆ కార్మికుడిని మోహన్ సాయి ఫైనాన్స్ సంస్థనే హత్య చేసిందిలి లిరాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుంట హత్యా నేరం కింద సంబంధిత రికవరీ ఏజెంట్లపై కేసు నమోదు చేయాలన్చనారు. చనిపోయిన వినయ్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సుభాహన్ డిమాండ్ చేశారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

ఖమ్మం, ఏప్రిల్ 6, (జనంసాక్షి ): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం రంజాన్ సబురాలను నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని పాఠశాల చిన్నారులు మతసామరస్యాన్ని చాటుతూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు పవిత్ర ఖురాన్ చదువుతూ












నమాజులో పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగణం చేసుకొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. సేమ్యాలు ఒకరికొకరు పంచుకుంటూ తమ ఆత్మీయతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పవిత్ర రంజాన్ దీక్షా దక్షిత కు ప్రతీకగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. రోజంతా కఠిన ఉపవాస దీక్షలో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మికత వెల్లివిరిస్తున్నది అన్నారు. అందరూ కలిసిమెలిసి ఐక్యతను చాటుతూ మతసామరస్యాన్ని తెలియజేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నమస్తే తెలంగాణ ఆటోషోను ప్రారంభించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్



నల్గొండటౌన్, ఏప్రిల్ 06(జనంసాక్షి) నమస్తే తెలంగాణ తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఆటో షోను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. నమస్తే తెలంగాణ జీఎం సురేందర్ రావు తో కలిసి గుత్తా సుఖేందర్ రెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మెగా ఆటోషోలో పాల్గొంటున్న 31 రకాల మోటార్ వాహనాల, బైక్స్, ట్రాక్టర్ కంపెనీల స్టాల్స్ ను సుఖేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. పలు వాహనాల గురించి కంపెనీ ప్రతినిధులతో అడిగి ఆరా తీశారు. అనంతరం గుత్తా సుఖీందర్ రెడ్డి. మాట్లాడుతూ నల్లగొండలో ఇంతటి స్థాయిలో మెగా ఆటో షో ను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయం అన్నారు. నల్లగొండ లాంటి పట్టణాల్లో లేని వోల్వ్, బెంజ్ లాంటి కంపెనీ వాహనాలను సైతం ఇక్కడికి రపించి ఆటోషో లో ప్రదర్శించడం బాగుందన్నారు. తెలంగాణ వచ్చాక ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో ఘననీయమైన మార్పు వచ్చిందన్నారు. కొనుగోలు శక్తి పెరిగి లగ్జరీ కార్లు సైతం వినియోగిస్తున్నారని అన్నారు. కమర్షియల్ రంగంతో పాటు వ్యవసాయ రంగంలోనూ అవసరాలకు అనుగుణంగా అనేక కొత్త మోడల్స్ అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. నల్లగొండ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. నమస్తే తెలంగాణ జనరల్ మేనేజర్ నెమరుగొమ్ములు సురేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మెగా ఆటోషోలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నల్లగొండలో ఇంత పెద్ద మెగా ఈవెంట్ నూ ప్రజలు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నమస్తే ఏడీవీటి ఏజిఎం రాజిరెడ్డి, మేనేజర్ చరణ్, బ్రాంచ్ మేనేజర్ టి.మహేందర్, బ్యూరో ఇంచార్జి మర్రి మహేందర్ రెడ్డి, ఏ డి వి టీ మేనేజర్ కే. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రతి ఒక్కరి హక్కు..

**- స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోండి...**

**- ఎండిఓ జమలా రెడ్డి ..**

బూర్గంపహాడ్ ఏప్రిల్ 06 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల అభివృద్ధి అధికారి జమలా రెడ్డి మాట్లాడుతూ ఓటు ప్రతి ఒక్కరి హక్కుగా బాధ్యత తీసుకొని వినియోగించుకోవాలని అన్నారు. శనివారం మోరంపల్లి బంజర, బస్టాండ్ ప్రాంతంలో, బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన కూడలి నందు ఓటు ప్రాముఖ్యత కొరకు సెల్ఫీ పాయింటును ఏర్పాటు చేశారు. ఈ సెల్ఫీ పాయింట్ లు మే 13 వరకు ఉంటాయని తెలిపారు. ఎవరైనా ఈ సెల్ఫీ పాయింట్ వద్దకు వచ్చి సెల్ఫీ దిగి పలు సోషల్ మీడియాలో కూడా ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి వివరించవచ్చునని అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటు చేశామని, ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ పంచాయతీ ఈవో సమ్మయ్య, మొరంపల్లి బంజర పంచాయతీ కార్యదర్శి భవాని, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# దెందుకూరులో ఉపాధి హామీ పనుల పరిశీలన

మధిర ఆర్.సి ఏప్రిల్ 6. (జనంసాక్షి)
మండలంలోని దెందుకూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా వ్యవసాయ సంఘం కార్యదర్శి తేలపోలు రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనంగా 600 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల దగ్గర టెంట్ మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పనులు కొలతలు ప్రకారం కాకుండా కూలి వేతనంగా నిర్ణయించి ఇవ్వాలని 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడ పని చేస్తున్నటువంటి కార్మికులకు గత మూడు నెలల నుంచి ఉపాధి హామీ పనులు డబ్బులు ఇవ్వట్లేదని కొలతల ప్రకారం పనిచేసిన ఇచ్చినటువంటి డబ్బులు 100 రూపాయలు కూడా పడట్లేదు అని ఉదయం 8 గంటల నుండి 11:00 దాకా ఎండలో పనులు చేయిస్తుండటంతో దీనివలన కూలీలకు అనేక రకాల వడదెబ్బలు, జ్వరం, నీరసం వచ్చే అవకాశం ఉన్నదని ఆరోగ్యం దెబ్బతింటదని కార్మికులు తెలిపారు అందుకని ఉపాధి హామీ పనిని ఎనిమిది గంటల నుండి 10:30 వరకు తగ్గించాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. అంతే కాకుండా కూలీలను కందకాలు తవ్వే దగ్గర పెద్దపెద్ద మొద్దుల్ని తొవ్వి తీపిస్తున్నారని అది చాలా శ్రమతో కూడుకున్నటువంటి పనని,మహిళా కూలీలతో కూడా ఇలాంటి పనులు చేపిస్తున్నారని, ఏర్లతో సహా తవ్వి తీయమని అధికారులు చెబుతున్నారని, ఇట్లాంటి పనులను ఉపాధి హామీ పనుల్లో పెట్టి కూలీలను ఇబ్బందికర పరిస్థితిలోకి తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. తేలికైనటువంటి పనులను ఉపాధిగా కల్పించి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగె కూలీలకి రావల్సినటువంటి బకాయిలు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో రానున్న కాలంలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ పల్లె కంతి వెల్సన్, దెందుకూరు గ్రామ కార్మిక నాయకుడు అల్లూరి నాగేశ్వరరావు, తర్వాత వి .కృష్ణయ్య, అద్దంకి గోపాల్ రావు, అద్దంకి పూర్ణయ్య, కిలారి కృష్ణ, తిరుబోయిన సత్యం,
కే. వరలక్ష్మి, అద్దంకి నాగలక్ష్మి, కోయ నాగలక్ష్మి, అద్దంకి సీత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దెందుకూరులో ఉపాధి హామీ పనుల పరిశీలన..





మధిర ఆర్.సి ఏప్రిల్ 6. (జనంసాక్షి)
మండలంలోని దెందుకూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా వ్యవసాయ సంఘం కార్యదర్శి తేలపోలు రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనంగా 600 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల దగ్గర టెంట్ మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పనులు కొలతలు ప్రకారం కాకుండా కూలి వేతనంగా నిర్ణయించి ఇవ్వాలని 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడ పని చేస్తున్నటువంటి కార్మికులకు గత మూడు నెలల నుంచి ఉపాధి హామీ పనులు డబ్బులు ఇవ్వట్లేదని కొలతల ప్రకారం పనిచేసిన ఇచ్చినటువంటి డబ్బులు 100 రూపాయలు కూడా పడట్లేదు అని ఉదయం 8 గంటల నుండి 11:00 దాకా ఎండలో పనులు చేయిస్తుండటంతో దీనివలన కూలీలకు అనేక రకాల వడదెబ్బలు, జ్వరం, నీరసం వచ్చే అవకాశం ఉన్నదని ఆరోగ్యం దెబ్బతింటదని కార్మికులు తెలిపారు అందుకని ఉపాధి హామీ పనిని ఎనిమిది గంటల నుండి 10:30 వరకు తగ్గించాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. అంతే కాకుండా కూలీలను కందకాలు తవ్వే దగ్గర పెద్దపెద్ద మొద్దుల్ని తొవ్వి తీపిస్తున్నారని అది చాలా శ్రమతో కూడుకున్నటువంటి పనని,మహిళా కూలీలతో కూడా ఇలాంటి పనులు చేపిస్తున్నారని, ఏర్లతో సహా తవ్వి తీయమని అధికారులు చెబుతున్నారని, ఇట్లాంటి పనులను ఉపాధి హామీ పనుల్లో పెట్టి కూలీలను ఇబ్బందికర పరిస్థితిలోకి తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. తేలికైనటువంటి పనులను ఉపాధిగా కల్పించి కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగె కూలీలకి రావల్సినటువంటి బకాయిలు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో రానున్న కాలంలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ పల్లె కంతి వెల్సన్, దెందుకూరు గ్రామ కార్మిక నాయకుడు అల్లూరి నాగేశ్వరరావు, తర్వాత వి .కృష్ణయ్య, అద్దంకి గోపాల్ రావు, అద్దంకి పూర్ణయ్య, కిలారి కృష్ణ, తిరుబోయిన సత్యం, కే. వరలక్ష్మి, అద్దంకి నాగలక్ష్మి, కోయ నాగలక్ష్మి, అద్దంకి సీత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు, లింగ నిర్ధారణ చేస్తున్న హాస్పిటల్స్

## యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఖమ్మం ఆర్సి,ఎప్రిల్6(జనంసాక్షి)
పి ఓ డబ్ల్యు,పి వై ఎల్సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్.. కడుపులో ఆడపిల్ల అవగానే భ్రుణ హత్యలు జరుగుతున్నాయని, దంపతుల బలహీనతని ఆసరాగా చేసుకొని లింగ నిర్ధారణ చేయడం జరుగుతుందని కొందరు డాక్టర్లు కూడా ఆందోళన వ్యక్తపరిచారని, నేడు ఖమ్మం నగరంలో భ్రుణహత్యలు జరుగుతున్నాయని, ఆడపిల్ల మనుగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందని ఆడపిల్ల అనగానే అబార్షన్ చేసి 50 వేల నుండి లక్ష రూపాయలు దాకా తీసుకుంటూ దోపిడీ చేస్తున్నారని వక్తలు విమర్శించారు. ఆడపిల్ల అయితే చదివించాలనీ,సమాజానికి ఉపయోగపడాలని, కానీ, ఆడపిల్ల అంటేనే కష్టంగా ఉన్న పరిస్థితియనీ, ఖమ్మంలో ఈ మధ్యకాలంలో కొన్ని హాస్పిటల్స్ ను సీజ్ చేశారని అయినప్పటికీ మళ్లీ కొద్ది రోజులకే హాస్పటల్స్ ను నడుపుతున్న పరిస్థితి ఉందనివారు ఆవేదన వ్యక్తం చేశారు. కడుపులో మగపిల్లాడు అయినప్పటికీ ఆడపిల్ల అని చెప్పి అబార్షన్ చేస్తున్న పరిస్థితిని వీడు చూస్తున్నానని ఆడ మగ నిష్పత్తిలో కూడా ఆడపిల్లల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలో 20 సంవత్సరాల నుండి భ్రుణ హత్యలు చేస్తూ,లింగ నిర్ధారణలు నిర్వహిస్తూ వైద్య వ్యాపారానికి తెరదించారని, ఆనాటి నుండి ఈనాటి వరకు అదే పరిస్థితి కొనసాగుతుందని, భ్రున హత్యలు,లింగ నిర్ధారణలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని వారు ఆవేదన చెందారు. లింగ నిర్ధారణ పై హాస్పిటల్స్ దోపిడీ నిరంతరంగా కొనసాగుతూ ఉందని, దానికి లోపాలు చాలానే ఉన్నాయని,ప్రభుత్వం యంత్రాంగం పక్కడ్బ%శీ%దిగా పనిచేయాలని ఆడపిల్లలను చంపడం అనేది ఒక రుగ్మత అని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రజలలో చైతన్యం పర్చే కార్యక్రమాలు జరగాలని, శిశు మరణాలు ఏ వర్గంలో ఎక్కువగా ఉన్నాయో అక్కడ చైతన్య పెంచాలని ఒక ఉద్యమం లాగా మహిళా సంఘాలు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సోషల్ అవేర్నెస్ కార్యక్రమాల ద్వారా పల్లెల్లో చేతను తీసుకురావచ్చు అని వారు అభిప్రాయపడ్డా రు. గర్భస్థ ఆడ శిష్యుల అర్చక వ్యతిరేకంగా మాస్ క్యాంపెయిన్ చేయాలని ఆడపిల్ల అనగానే చులకన భావం పోయే విధంగా ఉద్యమాలు చేయాలని వారు అభిప్రాయ పడ్డారు. ప్రకృతి నియమాల ప్రకారం వెయ్యి మంది పురుషులకు 550 మంది స్త్రీలు ఉండాలనీ, కానీ దానికి భిన్నంగా స్త్రీల సంఖ్య గణనీయంగా తగ్గిందని, స్త్రీ పురుషుల సమాత్వంపై వివక్షత కొనసాగుతుందని ఉమ్మడి పోరాటాలు నిరసనలు ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అమ్మవారి అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను ఇంతటితో ఆపకుండా ముందుకు తీసుకొని పోయి ప్రభుత్వాలను కదిలించాలని వారు అభిప్రాయపడ్డారు. భ్రుణ హత్యలలో ఆడ శిశువుని చంపుతన్నా చట్టాలు కూడా నిర్వీర్యం అవుతున్నాయని, చట్ట సవరణలు జరుగుతున్న వారిపై శిక్ష పడిన పరిస్థితి ఉందని, నేనున్న చట్టాలన్నీ నేరస్తులకు చుట్టాలు అయినాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మూలన చేయుటకు ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని, ప్రభుత్వాలు కూడా కొత్త చట్టాలను భ్రుణ హత్య లకు, లింగ నిర్ధారణకు పాల్పడ్డ హాస్పిటల్స్ ల్యాబ్ల నిర్వాహకుల పై కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలుగా డాక్టర్ వై రవీంద్రనాథ్, విద్యావేత్త పి రవి మారుతి, స్పర్శ అధ్యయన కేంద్రం బాధ్యులు కాకి భాస్కర్, ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యూ )రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏ ఐ పి కె ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల చంద్రశేఖర్, పౌర హక్కుల సంఘం (సి ఎల్ సి )జిల్లా సహాయ కార్యదర్శి డి శిరీష గ్రామీణ వైద్యుల సహాయక సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల నాగేశ్వరరావు, లెక్చరర్ ఆర్ కీర్తితదితరులు ప్రసంగించారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ, జిల్లా అధ్యక్షురాలు జి లలిత, జిల్లా సహాయ కార్యదర్శి పి శోభ, జిల్లా నాయకురాలు జి సరోజినీ, శీలం పూ లమ్మ, బందెల లలిత, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పి సుధాకర్ టీ. ప్రవీణ్ లు ఎన్నిక

ఖమ్మం ఆర్సి,ఎప్రిల్6(జనంసాక్షి)
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 46వ మహాసభలు ఉత్సాహభరితంగా ఖమ్మం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో జరిగాయి. ఈ మహాసభలో నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సుధాకర్, ప్రవీణ్ లు ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు మరొక 23 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నిక చేస్తూ జిల్లా కార్యవర్గం 9 మందితో ఏర్పాటు చేశారు జిల్లా ఉపాధ్యక్షులుగా బెజవాడ సాయి శేషు, దొంతబోయిన వెంకటేష్, వంకాయల రాజు, పోతబోయిన .సరళసహాయ కార్యదర్శిగా చింతల సంగీత, కోటా ప్రేమ్ కుమార్, చేపల వెంకటేష్ ఎన్నిక అయినట్లు ప్రకటనలో తెలిపారు అలాగే ఈజిల్లాలో భవిష్యత్తులో వారు పని చేయాల్సినటువంటి తీర్మానాలను ప్రవేశపెట్టారు1. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి2. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్స్, డైట్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి3. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి4. కూసుమంచి తల్లాడ కొనిజర్ల వేంసూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి5. వైరా కారేపల్లి ఏనుకూరు తిరుమల పాలెం బోనకల్లు మండల కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి6. విద్యార్థినిలు మహిళలపై జరిగే దాడులను అరికట్టి పకడ్బందీగా చట్టాలను ఏర్పాటు చేయాలిపలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేశామని వారు తెలియజేశారు.ఈ మహాసభలో జిల్లావ్యాప్తంగా పనిచేసే ఎస్ఎఫ్ఐ నాయకత్వం జిల్లా కమిటీ సభ్యులు వీరేందర్, వెంకటలక్ష్మి, అజయ్, ఉమేష్, లాస్య పాల్గొన్నారు,

### రాజబాబును పరామర్శించిన మాజీ ఎం ఎల్ఎ సండ్ర



పెనుబల్లి, ఏప్రిల్ 6(జనంసాక్షి):
పెనుబల్లి మండల సీనియర్ నాయకులు చెలికాని రాజబాబును శనివారం పెనుబల్లిలో రాజబాబు నివాసగృహంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. రాజబాబు తల్లి చెలికాని సావిత్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న సండ్ర రాజబాబు తల్లి మృతి పట్ల తంతాపం తెలిపారు,కార్యక్రమంలో పెనుబల్లి నాయకులు కోటగిరి సుధాకర్ బాబు,బొర్రావెంకటేశ్వర్లు,వడ్లమూడి కృష్ణయ్య,బెజవాడ కోటి స్వామి, మల్లెల సతీష్, పొట్లపల్లి నాగప్రసాద్, గోదాలక్ష్మారావు,బెల్లంకొండ సీతారాములు తదితరులు ఉన్నారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ పోలీసుల చర్యలేవి?

కేంద్రాల నుండి పెద్ద మొత్తంలో మద్యాన్ని ఆటోలలో తరలించి అధిక ధరలకు విక్రయించి తమ జేబులు నింపుకుంటున్నారు. దీని అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు సైతం ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కదా మనకెందుకులే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో బెల్ట్ షాపుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. ఎక్సైజ్ అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాపులను ఎందుకు అరికట్టడం లేదని వారికి ఆటోలలో తరలుతున్న మద్యం ఎక్కడా కనిపించడం లేదా? ఒకవేళ కనిపించిన మద్యం షాపు యజమానులతో సయోధ్య కుదరడంతో పట్టించుకోవడం లేదా? అని గ్రామాల్లోని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్నికలవేళ ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. మద్యంతో గ్రామాల్లో ఇప్పటికే చిన్నచిన్న సంఘర్షణలు జరుగుతున్న పోలీసులు ప్రేక్షకు పాత్ర వహిస్తుండడంతో పలు అనుమానాలకు తావిచ్చి నట్లయింది. వైన్ షాప్ యజమానులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల వేలే గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా ఈ విధంగా ఉంటే ఎన్నికల ఆయన అనంతరం ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవచ్చని పలువురు వాపోతున్నారు. బెల్టు దందా వ్యవహారం తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అన్ని గ్రామాల్లో కొనసాగుతుంది. వైన్ షాప్ యజమానులు తమ వ్యాపారాన్ని పెంచుకునేందుకు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు అసలు ఉన్నారా? లేరా అనే సందేహం ప్రజల్లో నెలకొంది. కనీసం కార్యాలయానికి పేరుకు సంబంధించిన బోర్డు కూడా లేకపోవడం ఎక్సైజ్ పోలీసుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది. దీంతో కార్యాలయం నిమిత్తం వచ్చిన ప్రజలకు కార్యాలయం ఎక్కడ అంటూ వెతుక్కుంటూ వెతుక్కుంటూ పోవాల్సిన పరిస్థితి వచ్చిందని పలువురు అంటున్నారు. సిబ్బంది ఎప్పుడు వస్తారు ఎప్పుడు పోతారు తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఉన్న సిబ్బంది పై చర్యలు చేపట్టి బెల్ట్ షాప్ లను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గంజాయి సరఫరా, ఆర్థిక మూలాలపై ఉక్కుపాదం

మధ్య తరగతి ఆర్థిక అవసరాన్ని ఆసరాగా తీసుకుని అధిక వడ్డీలు,స్కీమ్ ల పేరుతో అమాయకుల నుండి డబ్బులు తీసుకొని ఇవ్వకుండా వేధిస్తునట్లు ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేయాలన్నారు. నగరంలో బైక్ ఫైనాన్స్ కిస్తీలు కట్టలేదని యువకుడిపై దాడి, దుర్మరణానికి కారణమైన ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లతో పాటు ఫైనాన్సర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆదేశించారు. అక్రమార్జనకు అలవాటు పడిన భూకబ్జాదారులను వదిలిపెట్టవద్దని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెరుగుతున్న టెక్నాలజీ తగ్గట్టుగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో అనాలిసిస్ టీమ్ పటిష్ట పరచాలని సూచించారు.పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం, నగదు, మాధకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, సరిహద్దు మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో పకడ్బందీగా తనిఖీలు, ఇరు రాష్ట్రల సరిహద్దు పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగరాదని, పోలీసు, మైనింగ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ ఇసుక అక్రమ రవాణా పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలకు సీజ్ చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. నిబంధనలు విరుద్ధంగా సరిహద్దు రాష్ట్రాల నుండి ఇసుకను అక్రమంగా తరలించే వాహనాలు దొరికినవి దొరికినట్లు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న వ్యూహం పై ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతలపై పోలీస్ కమిషనర్ వివరించారు.?పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు,విచారణలో ఎస్సీ ఎస్టీ, పోక్సో %ఐ చీణూా% యాక్ట్ కేసులతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, తీవ్రమైన కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు.సమావేశంలో అడిషనల్ డీసీపి లా%ఐ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపి గణేష్,ఏఎస్పీ అవినాష్ కుమార్, మౌనిక, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, రహెమాన్, రఘు, శ్రీనివాసులు, ప్రసన్న కుమార్ , బోజరాజు, మల్లయ్య, ఫణింద్ర, నర్సయ్య, సిఐలు, ఆర్ ఐ లు ,ఎస్సైలు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలో పంటలు పండటం తప్ప ఎండడు లేదు

### మాజీ ఎంఎల్ఏ కంచర్ల



నల్గొండటౌన్, ఏప్రిల్ 06(జనంసాక్షి)
నల్లగొండ గడియారం సెంటర్ లో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కంచర్ల మాట్లాడుతూ మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు చేస్తున్నాం.వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారు. వారి కుటుంబాలను ఏ మంత్రీ పరామర్శించడం లేదు. ఎండిన పంటపొలాలను చూడడానికి రావడం లేదు. కరెంటు లేదు, నీళ్లు లేవు. కన్నీళ్లే మిగిలాయి. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలి.చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలి. కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు, చిల్లర మాటలు మాని, రైతులను కాపాడాలి. మమ్మల్ని తిట్టండి కానీ రైతులను ఆదుకోండి.రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి.2 లక్షల రైతు రుణమాఫీ, రైతుబంధు 15 వేలు, వడ్లకు మక్కలకు 500 బోనస్, రైతు కూలీలకు 12 వేలు, కౌలు రైతుల 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదు.మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్న బీజేపీ కూడా మాట తప్పింది.కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ రైతులు దగ్గరికి వస్తున్నాడు కాబట్టి బీజేపీకి రైతులు ఇప్పుడు గుర్తొస్తున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతులను ఆదుకోవాలి. వడ్ల కొనబోమని చెప్పింది బీజేపీ కాదా,కాంగ్రెస్కు అధికారంలోకి వచ్చాక కళ్లు నెత్తుకెక్కాయి. రైతుబంధు పడలేదంటే చెప్పుతో కొట్టమన్నడు కోమటిరెడ్డి. మీతో చెప్పుతో కొట్టించుకోవడానికి మిమ్మల్ని గెలిపించింది,కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండడు లేదు. కాంగ్రెస్ వచ్చింది, కరువొచ్చింది. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారు. మాట తప్పిన మీకు మళ్లీ మేనిఫెస్టో పెట్టే నైతిక అర్హత లేదు. రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది. రైతులు ధైర్యంగా ఉండాలి. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు. మీకు అండగా మేముంటాం.ఈ రైతు దీక్ష కార్యక్రమం లో..కనగల్ ఎంపీపీ కరీమ్ పాషా,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కొండూరి సత్యనారాయణ,బకరం వెంకన్న,కాంచనపల్లి రవీందర్రావు,ప్రముఖ కవి గాయకుడు చింతల యాదగిరి,కౌన్సిలర్ లు, యామా కవితా దయాకర్ మారగోని గణేష్,నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కనగల్ నల్గొండ తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు.. అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆలకుంట నాగరత్నం రాజు పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు,తిప్పర్తి వైస్ ఎంపీపీ ఏనుగు వెంకట్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్లు,తవిటి కృష్ణ,కందుల లక్ష్మయ్య, సుంకిరెడ్డి వెంకటరెడ్డి..పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, దొంతం ఇంద్ర సేనారెడ్డి,రైతుబంధు జిల్లా కమిటీ మాజీ సభ్యురాలు వనపర్తి జ్యోతి నల్గొండ కనగల్ మహిళా అధ్యక్షురాలు కొప్పు విమలమ్మ మర్రి రేణుక..కంచర్ల విజయ రెడ్డి పలువురు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## ప్రకృతి విపత్తు నిర్మూలనపై అవగాహన.

### ప్రొఫెసర్ డాక్టర్ ఎం రంగారావు.



మధిర ఆర్.సి ఏప్రియల్ 6(జనంసాక్షి)
మధిర సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాల నందు శనివారం విద్యార్థులకు ప్రకృతి విపత్తుల వలన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రొఫెసర్ డాక్టర్.ఎం రంగారావు హెచ్ఓడి అవగాహన కల్పించినారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రకృతి విలయం రెండు రకాలుగా సంభవిస్తాయని ముఖ్యంగా మానవ తప్పిదాలు వలన ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు ముఖ్యంగా తీవ్రమైనవి భూకంపాలు, సునామి, అగ్నిపర్వతం విస్పోటనం, తుఫాన్లు, రెండవ రకం కరువు కాటకాలు, పర్యావరణక్షిణత, పంటల తెగుళ్లు వలన భారీ నష్టం జరుగుతుందని తెలిపారు. వీటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పర్యావరణాన్ని సంరక్షించడంలో జాగ్రత్తలు చేపట్టకపోతే భవిష్యత్తులో మరింత ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దటి, ప్లాస్టిక్ రహిత సమాజం, మొక్కల పెంపకం అడవుల పరిరక్షణ లో శ్రద్ధ వహిస్తే మానవజాతి మనుగడకు ఎటువంటి ముప్పు ఉండదని తెలిపినారు .విపత్కర పరిస్థితిలో కమ్యూనికేషన్ లేని సమయంలో(ఆమెచ్చూర్ రేడియో వైర్లెస్) హామ్ ఫ్రీక్వెన్సీ ద్వారా సందేశాలు అత్యవసర స్వీయ శిక్షణ ప్రయోజనాల కొరకు సందేశాలు వినియోగించుకోవచ్చునని తెలిపారు. ప్రకృతిని కాపాడటంలో మానవుడు స్వార్థం విడనాడి భవిష్యత్తు తరాలకు బాటలు వెయ్యాలని కోరినారు. ఈ సెమినార్ అవగాహన కల్పించుటకు మదిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అవకాశం ఇచ్చిన విద్యాసంస్థల చైర్మన్ అనిల్ కుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత , ఎంఈఓ ప్రభాకర్, రిటైర్డ్ లెక్చరర్ సముద్రాల లక్ష్మీపతి, అధ్యాపకులు ఉమామహేశ్వరరావు, వెంకటనారాయణ, బుచ్చిబాబు, మదిర సేవాసమితి సభ్యులు పల్లపోతు ప్రసాదరావు, కోమటిడి శ్రీనివాసరావు, యర్రా లక్ష్మణ్, వేముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో మట్టి అక్రమ రవాణా

### చెరువుల నుండి యదేచ్ఛగా మట్టితోలకాలు



మధిర ఆర్.సి ఏప్రిల్ 6: (జనంసాక్షి)
మడుపల్లి లో చెరువుల నుండి యదేచ్ఛగా మట్టితోలకాలు జరుగుతున్నట్లు పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈ మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా వేరే ఒక ఉద్యోగి పొలంలోకి తోలుతున్నట్లు సమాచారం.తెలంగాణ నుండి ఆంధ్రాకు అక్రమంగా మట్టి తోలకాలు భారీగా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. అధికారులకు తెలియజేసిన కూడా సిబ్బంది పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు.ఒక విలేకరి మట్టి తోలకడానికి పర్మిషన్ ఉందా అని అడిగితే విలేకరులను సైతం బెదిరిస్తున్నారు. ఒక తెల్ల కాగితం మీద ఏదో రాసుకొని వచ్చి మాకు పర్మిషన్ ఉంది అని మట్టి బకాసురులు బుకాయిస్తున్నారు.ఈ మట్టిని కమర్షియల్ గా అమ్ముకొని భారీగా సొమ్ము చేసు కుంటున్నారని,అధికారుల అండదండలతో జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.ఈ విషయమై డి.ఈ గారిని వివరణ అడగగా మేము పర్మిషన్ ఇవ్వలేదు అని తెలిపారు.మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడిపల్లి గ్రామంలో చెరువులో నుంచి మట్టిని రేయంబవళ్ళు తోలుతున్న పట్టించుకోవట్లేదనీ, అధికారుల అండదండలతో ఈ మట్టి తోలకాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇ ప్పటికైనా సంబంధిత అధికారులు కలుగచేసుకుని ఈ మట్టి దందాను ఆపకపోతే మట్టి బకాసురులు రెచ్చిపోయే పరిస్థితి ఉన్నదని వాపోతున్న ప్రజలు.

# తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభను విజయవంతం చేద్దాం..

## కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

జనంసాక్షి,(భువనగిరి ఆర్.సీ.)
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభకు భువనగిరి పట్టణ 23వ వార్డు నుండి స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులను,కార్యకర్తలను అభిమానులను విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ రేణుక ప్రదీప్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి పట్టణ 35 వార్డుల నుండి కాంగ్రెస్ జన జాతర సభకు ప్రజలను తరలిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో 5 న్యాయ్ పథకాలను, 25 గ్యారంటీ పథకాలను ఈరోజు సభలో శ్రీ రాహుల్ గాంధీ , ప్రకటించిన వెంటనే గ్రామాలలో వార్డులలో ప్రతి ఇంటింటికి గడప గడపకు చేరవేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్న పథకాలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరుగుతుంది. దేశంలోనే




కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పేద ప్రజల విద్యార్థుల సామాన్యులకు ఉపయోగపడే విధంగా తయారు చేయడం అందులో యువ న్యాయ్ కిసాన్ న్యాయ్ నారీ న్యాయ్ శ్రామిక న్యాయ్ ఎస్సీ దారీ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్, ఈశ్వర్, గోపే బాబు, నరేందర్, రాము, ప్రభాకర్, సాయి, పోచయ్య, యాదగిరి, నరసింహ రావు, జంగయ్య, రాజు, మాధవరెడ్డి, ఉపేందర్, సిద్దిరాజు, భాస్కర్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## డిగ్రీ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం

ఖమ్మం అర్బన్,ఏప్రిల్6(జనంసాక్షి)
కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5 వ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో బి ఎస్సీ లోఎస్.కె.సల్మా 8.13, ఎం. డి.ఆయేషా 8.05, ఎన్. సాత్విక 8.03,బి.విజయ లక్ష్మి 8.01,బి.శ్రీలక్ష్మి 8.0,వి.హారిక 8.74,ఎన్.భవాని 8.24,ఎస్. కె. ఖాజాబి 8.20,జి.శైలజ 8.01మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా బీకాం లో జీ.గోపిక 8.52,జి.సమీరా 8.18,ఎస్. రుస్తం కె అలీ 8.12, డి.వర్షిణి 8.04, కె ప్రవల్లిక 8.03,జి.కుమార్ 8.03, కె.మానసా 8.02, సాధించారని వెల్లడించారు.అలాగే బి ఏ లో ఎస్కే. ఇష్తీజం 7.70,ఎస్. కె జాస్మిన్ 7.65,ఎస్. డి. సమ్రీన్ 7.50,ఎల్. శ్రావణి 7.18,వి.ఐశ్వర్య7.18 పాయింట్లు సాధించి ఆర్జేసి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్డులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్డులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, నార్కెట్పల్లి కామినేని వైద్యుల సమన్వయంతో వైద్య శిబిరం








నల్గొండటౌన్, ఏప్రిల్ 06(జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్ మరియు చైర్మన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు, ఈ అథారిటీ కామినేని, నార్కెట్పల్లికి చెందిన వైద్యుల సమన్వయంతో వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో శ్రీ ఎం .నాగరాజు, ప్రిన్సిపల్ .జిల్లా జడ్జి/ఛైర్మన్,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ,శ్రీ బి .తిరుపతి, మొదట అడిషనల్ .జిల్లా %డ% సెషన్స్ జడ్జి,శ్రీ జి .సంపూర్ణ ఆనంద్, రెండవ అడిషనల్ . జిల్లా %డ% సెషన్స్ జడ్జి, నల్గొండ, శ్రీ డి.దుర్గా ప్రసాద్, జడ్జి ఫ్యామిలీ కోర్టు- కమ్ మూడవ అదనపు. జిల్లా జడ్జి, శ్రీమతి కె.కవిత నాలుగవ అదనపు. డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి, నల్గొండ, కె. విశ్వనాథ్ దిలీప్ రావు, ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు, నల్గొండ మరియు , వైద్య శిబిరంలో ఎం .ఈ .లూథర్ మరియు ఎస్ వెంకట్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, శ్రీ జి. లింగయ్య, సెక్రటరీ, బార్ అసోసియేషన్ పాల్గొన్నారు.

# ఆరు లక్షల నగదు పట్టివేత ..

చింతపల్లి ఏప్రిల్ 06(జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలో సాయిబాబా గుడి సమీపంలో వాహనాలను ఎస్సై బి యాదయ్య వారి సిబ్బందితో తనిఖీ చేయుచుండగా లోకసభ ఎన్నికల దృశ్య ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా, ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా డబ్బులు తరలిస్తున్న

మల్గం వెంకటయ్య నసర్లపల్లి, గ్రామస్తుడు దగ్గర నుండి లక్ష రూపాయలు తరలిస్తుండగా అదే విధంగా గోడుకొండ్ల రిజర్వాయర్ సమీపంలో ఎస్ఐ వారితోపాటు ఎస్ ఎస్ టి టీం తో నారబోయిన శ్రీకాంత్ దగ్గర నుండి ఐదు లక్షల రూపాయలను స్వాధీనం చేసుకొని పంచమా నిర్వహించి డిటిఓ సేఫ్ కస్టడీలో పంపించినట్లు ఎస్ఐ తెలిపారు...



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):సూర్యాపేట పట్టణంలో పేదలు ఎక్కువగా ఉండే చర్చి కాంపౌండ్ అభివృద్ధికి కృషి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ 35వ వార్డుకు చెందిన పలువురు యువకులు వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలోని పెద్ద చర్చి బాప్టిస్ట్ చర్చిని దత్తత తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు.వార్డులో పేదలు ఎక్కువగా ఉన్నారని, వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫివుల్లా, వెలుగు వెంకన్న, నాయకులు రమణారెడ్డి, గట్టు శ్రీను, రమేష్ నాయుడు, వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్, బొజ్జ సంజయ్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

తుంగతుర్తి ఏప్రిల్ 6 (జనం సాక్షి)
మండల కేంద్రంలో శనివారం బిజెపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షితంగా ఉందని అన్నారు దేశ ప్రజలకు అవినీతి ఆస్కారం లేకుండా పాలిస్తున్న ఘనత మోడీకే దక్కిందన్నారు.



మోడీ నాయకత్వంలో అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో 400 పైగా పార్లమెంటు స్థానాలు గెలిచి మోడీ ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి మూల నరసయ్య గౌడ్ గెలుపు కోసం బిజెపి పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లె పాక సాయిబాబు,నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, మండల అధ్యక్షులు గాజుల మహేందర్, ఎంపీటీసీ 1ఉప్పుల పద్మా లింగయ్య, రఫిక్, అంబటి రమేష్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు..